# మహాకవి జాషువ

## జీవితం - సాహిత్యం



# ఇందులో

జాషువా జీవితం – సాహిత్యం ........................ 7

1. జననం ........................ 8
2. తల్లిదండ్రులు ........................ 8
3. బాల్యం – విద్యాభ్యాసం ........................ 9
4. ఉద్యోగం ........................ 11
5. వివాహం – కుటుంబజీవితం ........................ 14
6. బిరుదులు – సన్మానాలు ........................ 16
7. కవిత్వానికీ కులమా ........................ 17
8. ఖండకావ్య ప్రక్రియా వికాసంలో జాషువ ........................ 19
9. జాషువ మత, కుల, సామాజిక, రాజకీయ దృక్పథం ........................ 20
10. సాహిత్య రచనావిస్తృతి : క్రమపరిణామం ........................ 25
11. జంటకవిత్వ రచనా ప్రయత్నం ........................ 27
12. రచనల వర్గీకరణ ........................ 28
13. నాటకాలు ........................ 28

    1) చిదానంద ప్రభాతము (2) దావీదు చరిత్ర 3 రుక్మిణీ కల్యాణం .. 28

    (4) ధృవ విజయం 5) వీరాబాయి 6) తెరచాటు.
14. నవలలు ........................ 31
15. కుశలవోపాఖ్యానం ........................ 31
16. చిన్నా నాయకుడు ........................ 31
17. పద్యకావ్యాలు ........................ 32
18. ఫిరదౌసి ........................ 32

19. స్వప్నకథ ........................................ 37
20. అనాధ ........................................ 38
21. సందేశకావ్యం గబ్బిలం ........................................ 40
22. ముంటాజ మహల్ ........................................ 46
23. కాందిశీకుడు ........................................ 50
24. గాంధీ సిద్ధాంతాలప్రభావం ........................................ 52
25. గాంధీకి నివాళి – బాపూజీ ఖండకావ్యం ........................................ 54
26. నేతాజి ........................................ 56
27. స్వయంవరం ........................................ 60
28. కొత్తకోణాన్ని ఆవిష్కరించిన కొత్తలోకం – ముసాఫర్లు ........................................ 62
29. స్వీయ చరిత్ర – నా కథ ........................................ 74
30. జీవిత చరిత్ర – క్రీస్తు చరిత్ర ........................................ 82
31. ప్రసిద్ధ ఖండికలు ........................................ 83
32. స్మశానవాటి ........................................ 83
33. శిశువు ........................................ 84
34. స్త్రీ ప్రాధాన్య ఖండికలు ........................................ 86
35. దేశభక్తి కవితా ఖండికలు ........................................ 92
36. గుర్రంజాషువ – గురజాడ అప్పారావు ........................................ 96
37. సారాంశంలో జాషువ ........................................ 100
38. జాషువ జీవితంలోని ముఖ్య సంఘటనలు ........................................ 110
39. జాషువ రచనల పట్టిక ........................................ 113
40. జాషువ పద్యరత్నాలు ........................................ 115
41. ఉపయుక్త గ్రంథసూచి ........................................ 118

***



# జాషువా జీవితం - సాహిత్యం

నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ ఇత్యాది ఉదాత్తమైన బిరుదులు, అత్యున్నత గౌరవ పురస్కారాలు పొందిన జాషువా జీవితం వడ్డించిన విస్తరికాదు. ఎన్నో అవమానాలను, ఎంతో అగౌరవాన్ని, మరెన్నో ప్రతికూలతలను ఆబాల్యం చవిచూసిన వేదనామయ జీవితం వారిది. వారి జీవితానికి, కవిత్వానికి వున్న అవినాభావ సంబంధం వారి కవిత్వాన్ని కలకాలం నిలిచేటట్లు చేసింది. కేవలం ఊహలలోనుంచికాక జీవితానుభవాల నుంచి, జీవన కడలినుండి పుట్టిన సాహిత్యం చిరంజీవిత్వం పొందుతుందనటానికి జాషువా కృతులు నిలువెత్తు సాక్ష్యం, భావకవిత్వం ఉద్ధృతంగా రాజ్యమేలుతున్న కాలంలోనే జాషువా రచనలు సాగించినా పచ్చని ప్రకృతి, నదీనదాలు, చెట్లు చేమలూ, లతలూ తీగలూ, మందమలయానిలాలు వారి కవిత్వంలో చోటు చేసుకోలేక పోయాయి. సమాజంలో తాను చూసిన, అనుభవించిన అసమానతలు, అన్యాయాలే కవితా వస్తువులయ్యాయి. ఖండకావ్య ప్రక్రియకు అఖండ ఖ్యాతి తెచ్చిన ప్రతిభాశాలి జాషువా.

**జననం :**

1895 సెప్టెంబరు 28వ తేదీ శనివారం ఉదయం వినుకొండలో ఊరికి దూరంగా ఉన్న మిస్సెమ్మ తోటలోని ఓ ఇంటిలో వీరయ్య, లింగమాంబ దంపతులకు జన్మించిన ముద్దుబిడ్డ, తెలుగు సాహిత్యం చేసుకున్న అదృష్టం జాషువా. పుట్టిన ఎందరో బిడ్డలు చనిపోయిన తరవాత పుట్టిన జాషువాను ఈ దంపతులు అల్లారు ముద్దుగా పెంచుకున్నారు.

**తల్లిదండ్రులు :**

19వ శతాబ్ది చివరలో గుంటూరు మండలంలోని వినుకొండ మొదలుగా గల ప్రాంతాలలో క్రైస్తవ మిషనరీలు వైద్య, విద్యాలయాలను నెలకొల్పాయి. ఈ మిషనరీలు సవర్ణహిందువులచే వెలివేతకు గురైన ఆది ఆంధ్ర కులాలకు చెందిన వారిని పలువురిని క్రైస్తవమతంలో చేర్చుకోవటానికి కృషి చేశాయి.

గుఱ్ఱం వీరయ్య మిషన్ పాఠశాలలో చదువుకున్నారు. వీరు హిందు సమాజానికి చెందిన యాదవకులస్థుడు. ఈయన చదువుకున్న పాఠశాలలోనే లింగమ్మ చదువుకుంది. ఈమె అరుంధతి (మాదిగ) కులానికి చెందిన క్రైస్తవ మతస్థురాలు. వీరిద్దరి పరిచయం ప్రేమగా మారి పెళ్ళికి దారితీసింది. కాని, వీరి వివాహానికి అనేక అవరోధాలు కలిగాయి. వీరిది వర్ణాంతరమే కాదు మతాంతర వివాహం కూడ ! లింగమ్మ బంధువులు, క్రైస్తవ మతాధికారులు వీరి వివాహానికి ఎన్నో అభ్యంతరాలు తెలిపారు. వీరయ్య క్రైస్తవ మతం తీసుకుంటే వివాహం చేసుకోవచ్చన్నారు. ప్రేమకోసం ప్రేమకురాలి కోసం వీరయ్య క్రైస్తవ మతం స్వీకరించి, చర్చిలో క్రైస్తవ పద్ధతులతో లింగమ్మను పెళ్ళి చేసుకున్నారు.

ఈ వివాహం నాటి సమాజంలో ఒక సంచలనమే. తిరుగుబాటే. ఈ దంపతులు సమాజంలో అనేక అవమానాలకు గురయ్యారు. ఇరువైపుల బంధువుల నిరాదరణ, మరో వైపు కులమత వివక్ష! ఆ రోజుల్లో క్రైస్తవ మతమంటే మాల, మాదిగల మతమనే చిన్న చూపు ఉండేది.

వీరయ్య వివాహానంతరం భార్యతో కలిసి రామాపట్నం వెళ్ళి పాస్టరు శిక్షణ పొంది, వినుకొండలో పాస్టరుగా స్థిరపడ్డాడు.

వీరయ్య, లింగమ్మలు తమ కుమారుడికి జాషువా అని పేరు పెట్టారు. జాషువా అనే పదం 'హీబ్రూ' భాషకి సంబంధించింది. ఈ పేరుకి అర్థం 'యెహోవాయే రక్షణ' అని. యెహోవా దేవుని రక్షణ ఎవరికుంటుందో అతణ్ణి జాషువాగా వ్యవహరిస్తారట.

జాషువా తరవాత ఏడేళ్ళకు ఈ దంపతులకు పుట్టిన మరో బిడ్డ ఇశ్రాయేలు. జాషువాకు అక్కచెల్లెళ్ళు లేరు.

ఇశ్రాయేలు అనే హిబ్రూ పదానికి 'దేవునితో పోరాడేవాడు' అని అర్థం. జాషువా, ఇశ్రాయేలుల అనుబంధం చాలా గొప్పది ఇద్దరూ కలిసి నేత్రావధానం చేసేవారుట. పరీక్షల సమయంలో కనుసైగలతో సమాధానాలు చెప్పుకునేవారట. ఇశ్రాయేలు ఇంగ్లీషు, లెక్కల్లో దిట్ట. పరీక్షల్లో ఈ విషయాలను అన్నయ్యకు కళ్ళతో చేరవేసేవాడుట. జాషువాకు తెలుగులో పరిజ్ఞానమెక్కువ. తమ్ముడికి తెలుగు పరీక్షలో కళ్ళసైగలతో జవాబులు చేరవేసేవారట. నేత్రావధాన కళను అన్నదమ్ములు ఈ విధంగా పరీక్షలకి ఉపయోగించు కునే వారట. ఈ ఇద్దరిని తల్లిదండ్రులు తమ రెండు కళ్ళలా పెంచుకున్నారు.

ఇశ్రాయేలు ఒంగోలు ఎ.బి.ఎమ్. పాఠశాలలో అధ్యాపకునిగ, ప్రధానోపా ధ్యాయునిగ పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. చర్చి కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. ఈయన భార్య కృపావతి. వీరికి తొమ్మిది మంది సంతానం. ఇశ్రాయేలుకు అమెరికా నుంచి ఆహ్వానం కూడ వచ్చింది. కాని పక్షవాతంతో వెళ్ళకుండానే మరణించారు.

తమ్ముడి మరణాన్ని తట్టుకోలేని జాషువా 'కన్నీటి నీరాజనం' శీర్షికతో కొన్ని పద్యాలు రాశారు. ఈ పద్యాలు జాషువా హృదయగత వేదనను ఆవిష్కరిస్తున్నాయి.

**బాల్యం - విద్యాభ్యాసం :**

చిన్నతనపు తన చిలిపి అల్లరిని జాషువా తన నాకథ స్వీయ చరిత్రలో మురిపెంగా చెప్పుకున్నారు.

**చెలికాండ్రతో నుండ విలుబట్టి విహరించి**
**పొన్నంగి పిట్టల పొడవడంచి**
**చిలుకల గోరువంకల కూనలను బట్టి**
**పంజరంబుల నుంచి బంది జేసి**
**చెట్టు చెట్టునకెక్కి శృంగారమొలికించు**
**ఉడుతల కంతాల కుచ్చులొడ్డి**
**కంటికింపై ముద్దుగా బొద్దుగానున్న**
**కూన కుక్కలను మక్కువను బెనిచి**

**కూర్మికాంద్రతోడ కుస్తీలు బట్టుచు**
**కొట్టుకొనుచునలిగి తిట్టుకొనుచు**
**చీకుచింతలేని చిన్నారి స్వర్గంబు**
**ననుభవించినాడ చినతనమున** (నాకథ – మొదటిభాగం 112ప)

జాషువా బాల్యమంతా వినుకొండలో జరిగింది. బాల్యపు ఆనందం ఎక్కువ అనుభవించకుండానే తన చుట్టూ వున్న పరిధి ఎంత సంకుచితమైందో జాషువా గుర్తించారు. తన తోటిపిల్లలతో కలిసిమెలిసి ఆడుకోవటానికి సమాజం ఏ విధంగా అవరోధం కలిగిస్తోందో తెలుసుకున్నారు. నాటి కులవివక్షకు జాషువ బాల్యం గురికాక తప్పలేదు.

ఒక రోజు వీధిలో జాషువా నడుస్తుంటే అగ్రకుల బాలురు చూసి తమని ముట్టుకోవద్దని వెనక్కి జరిగారట. జాషువా కోపంతో వారిని కొట్టారట. హృదయాన్ని కలిచివేసే ఈ దురన్యాయాన్ని చూసి బాల్యంలోనే తలవంచుకుని మౌనంగా ఉండిపోలేదు. ఎదురుతిరిగాడు.

ఇంకో సంఘటన – ఊరిలో నాటకం వేస్తున్నారు అంటరానివారికి ప్రవేశంలేదు అంటూ దప్పువాడు అరచి చెపుతున్నాడుట. అయినా, జాషువా కుతూహలం కొద్ది నాటకశాలకు వెళ్ళి టికెట్ కొనపోయారట. అక్కడ ఒక వ్యక్తి, నీవు అంటరానివాడివి, రాకూడదు అంటూ ఈసడించారుట'. ఇటువంటి సంఘటనలు జాషువా లేతహృదయాన్ని గాయపరిచాయి. భవిష్యత్తులో అనాథ, గబ్బిలం వంటి కావ్య రచనలకు ప్రేరణలయ్యాయి.

జాషువా ప్రాథమిక విద్యాభ్యాసం వినుకొండలోని మిషన్ పాఠశాలలో జరిగింది. బాల జాషువాకు బొమ్మలు గీయటంలో, ఆటపాటలలో వుండే శ్రద్ధ చదువులో ఉండేదికాదుట. బాగా అల్లరి చేసేవారుట. తరువాత ఉన్నత పాఠశాల విద్య హిందువుల కళాలయంలో జరిగింది.

నాటి సమాజంలో కులవివక్ష చాలా కఠినంగా ఉండేది. తరగతి గదిలో అస్పృశ్యుల కోసం దూరంగా బెంచీలు వేయించేవారుట. వాళ్ళ పలకలు పెట్టుకోవటానికి ప్రత్యేకంగా వేరే స్థలం ఉండేది. అస్పృశ్యులకు, సవర్ణహిందువులకు మధ్య ఒక బల్ల సరిహద్దుగా ఉండేది. ఇటువంటి వాతావరణంలో జాషువా ఉన్నత విద్య పూర్తయింది. ఈ దశలోనే వారిలో కవిత్వరచనపై ఆసక్తి మొదలయింది.

బాల్యం నుంచే జాషువాకు దేశభక్తి, నిశితబుద్ధి ఉంది. ప్రతిదీ హేతుబద్ధంగా ఆలోచించేవారు. అస్పృశ్యులను క్రైస్తవ మతంలోకి చేర్చుకుని వసతులు కల్పించినా ఆంగ్లక్రైస్తవులు హరిజన క్రైస్తవులను తమతో సమంగా చూడటం లేదని వారు గ్రహించారు.



'ఒక పేద పంతులు మిషనరీ వారితో మాట్లాడాలంటే అరుగు ఎక్కకుండా ఒకమెట్టు కిందే నిలబడి మాట్లాడాలి.' ఇలాంటి సంఘటన లెన్నో చూసిన జాషువా ఆంగ్లేయుల పెత్తనంపై ద్వేషం పెంచుకున్నారు.

ఉన్నత పాఠశాల విద్య తరవాత జాషువా బాపట్లలో మిషన్ హయ్యర్ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్ స్కూల్లో ఉపాధ్యాయ శిక్షణ పొందారు తరువాత ఉభయ భాషా ప్రవీణ పట్టా కూడ పొందారు.

## ఉద్యోగం :

జాషువా చదువు పూర్తయ్యాక చాట్రగడ్డపాడులో మిషన్ వారి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. ఈ ఉద్యోగ నిర్వహణ వారికి కొంత ఇబ్బందికరంగానే పరిణమించింది. ఈ సమయంలో సాహిత్యాభిరుచి పెరిగింది. జాషువా హిందూమత గ్రంథాలను, సాహిత్యాన్ని చదవటం మతాధికారులు ఒప్పుకోలేదు. విషయ పరిజ్ఞానం పెరగాలంటే సాహిత్యం బాగా చదవాలి. మిత్రుల సహాయంతో ఎవరికంటా పడకుండా ఊరికి దూరంలో ఉన్న పాడుబడ్డ మసీదులో గుడ్డిదీపం వెలుతురులో పురాణేతిహాసాలు చదివారు.

క్రైస్తవ మత నియమాలకు వ్యతిరేకంగా చేస్తున్నారని జాషువాను ఉద్యోగం నుంచి తొలగించారు. సొంత మతస్థుల వెలికి గురయ్యారు. జీవిక కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంకో పక్క కవిగా ఎదగాలనే తపన!

ఈ పరిస్థితుల్లోనే రాజమహేంద్రవరంలో సినిమాలకు తెరవెనక కథనం చెప్పే ఉద్యోగంలో జాషువా చేరారు. అప్పటికింకా మాటల చిత్రాలు రాలేదు. మూకీ సినిమాలే

ఉండేవి. తెరమీద బొమ్మలు కదిలేవి. తెరవెనక వ్యాఖ్యాత బొమ్మల కదలికలకు అనుగుణంగా వాచకం చెప్పేవాడు. 1915-16ల మధ్య జాషువా ఇటువంటి మూకీ చిత్రాల వ్యాఖ్యాతగా పనిచేశారు.

అయితే, ఎక్కువ కాలం ఈ ఉద్యోగంలో కొనసాగలేదు. అక్కడ పనిచేసేవారిలో జాషువా ఒక్కరే క్రైస్తవుడు, మిత్రుడొకరు హోటలు భోజనం తెచ్చిపెట్టేవాడు. సినిమా డేరాలోనే తినేవారు. చేతికి డబ్బురాదు. ప్రొప్రయిటరు భోజనం పెట్టించేవాడు. ఒక పంచె, ఒక చొక్కాతో మూడు నెలలు గడిపారుట. రెండవ ఆట సినిమా అయ్యాక గోదావరిలో స్నానం చేసి అక్కడే పంచె ఉతుక్కుని ఆరబెట్టుకుని కట్టుకుని వచ్చేవారట. వినుకొండలో తల్లిదండ్రులు, భార్యపిల్లలు ఉండేవారు. ఈ ఉద్యోగంలో కొనసాగలేక విరమించుకున్నారు.

తరవాత, మిత్రుల సహకారంతో జాషువా కోటిలింగాల చేరుకున్నారు. అక్కడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేరారు. రాజమహేంద్రవరంలోని శ్రీ పాద కృష్ణమూర్తి సిఫారసుతో జాషువాకు ఈ ఉద్యోగం వచ్చింది. నేదునూరి గంగాధరం గారికి శ్రీపాద వారే సిఫారసు చేసి ఉద్యోగం ఇప్పించారట. ఇది స్వయంగా నేదునూరి వారే చెప్పుకున్నారట.

మూకీ సినిమాలలో చేస్తున్నప్పుడే జాషువా కందుకూరి వీరేశలింగంగారిని, చిలకమర్తి లక్ష్మీనరసింహం గారిని కలుసుకుని పరిచయం చేసుకుని తన పద్యాలు చదివి వినిపించి మెప్పించి వాళ్ళిద్దరి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ విషయం తన స్వీయచరిత్రలో చెప్పుకున్నారు.

ఈ సమయంలోనే జాషువాకు తోలేటి వెంకట సుబ్బారావుతో పరిచయ భాగ్యం కలిగింది. ఈయన మంచి పండితుడు, నాస్తికుడు. ఇద్దరూ సాయంకాలాలు గోదావరీ తీరంలో సాహిత్య చర్చలు చేసేవారు. జాషువా పద్యాలు విని తోలేటి వారు పరవశించి పోయేవారుట. జాషువాను రాజమండ్రిలోని నాటక మండలి యజమాని గున్నేశ్వరరావును కలుసుకోమని సిఫారసు ఉత్తరం ఇచ్చారట. జాషువా గున్నేశ్వరరావును తన పద్యాలతో మెప్పించారట. తరవాత చింతామణి నాటక మండలి రచయితగా కుదురుకున్నారు. గున్నేశ్వరరావు ప్రోద్బలంతో జాషువా 'రుక్మిణీ పరిణయం' నాటకం రాశారు. దీని రచనాకాలం 1918సం॥ అయితే 1923 సం॥లో గుంటూరు లూథరన్ టీచర్ ట్రైనింగ్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా ఉన్నప్పుడు అచ్చువేయించారు.

'తీయని గోదావరి నీళ్ళు త్రావితిని నాల్గైదేడులు' అని స్వీయకథలో రాసుకున్నదాన్ని బట్టి జాషువా రాజమండ్రిలో నాలుగైదేళ్ళు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. తర్వాత ఫాస్టర్ ఫిలిప్ లైసన్‌రింగ్ సహకారంతో గుంటూరులో కొత్తగా స్థాపించిన హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలో తెలుగు పండితులుగా నియమితులయ్యారు. ఇక్కడ ఎనిమిది సం॥లు పనిచేశారు.

తరువాత అప్పటి గుంటూరు జిల్లా బోర్డు ప్రెసిడెంటుగా ఉన్న జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి సహకారంతో బాపట్లలోని బోర్డు హైస్కూల్లో తెలుగు పండితుడిగా చేరారు. అక్కడ పరిసర వాతావరణం సరిపడక తన సొంత ఊరు వినుకొండకు మార్పించుకున్నారు. 1942సం॥ వరకు జాషువ ఈ ఉద్యోగం చేశారు.

కనిగిరి తాలూకా బోర్డు అధ్యక్షుడు జస్టిస్ పార్టీ ప్రముఖ సభ్యుడు న్యాయవాది సానెకొమ్ము మాలకొండారెడ్డి నేషనల్ వార్ ఫ్రంట్ ఆర్గనైజరు ఈయన సిఫారసుతో జాషువా యుద్ధ ప్రచారశాఖలో ఉద్యోగం సంపాదించుకున్నారు. అది రెండవ ప్రపంచ యుద్ధకాలం.

యుద్ధ సమయంలో అధికాహారోత్పత్తి, పొదుపు వంటి అంశాలను గురించి దేశీయులలో చైతన్యం కలిగించారు. మిత్రరాజ్య కూటమిలోని బ్రిటన్‌ను పొగడటం, అగ్రరాజ్య కూటమికి చెందిన జర్మని, జపాన్ వంటి దేశాల దురాక్రమణను తెగడటం ఈ ప్రచారంలో ఒక భాగం.

ఈ ఉద్యోగంలో జాషువా బాగా రాణించారు. అసిస్టెంట్ సాంగ్ పబ్లిసిటి స్థాయికి ఎదిగాడు. ఈ సమయంలో దేశీయుల, దేశభక్తుల విమర్శలకు గురయ్యారు. ఈ సమయంలో జాషువా కొన్ని పద్యాలు, బుర్రకథలు రచించారు. అవి 'రక్తగాన'మనే శీర్షికలో అచ్చయిన పుస్తకంలో ఉన్నాయి. యుద్ధ వాఙ్మయాన్ని సృజిస్తున్నాడనే విమర్శలకు గురయి జాషువా 1945 సం॥లో ఈ ఉద్యోగాన్ని విడిచిపెట్టారు. కొంతకాలం ఖాళీగా ఉండిపోయారు. ఏకాదండయ్య అనే సాహిత్యాభిమాని ఆ సమయంలో ఆర్థికంగా జాషువాను ఆదుకున్నారు.

1957 – 59 సం॥ల మధ్య మద్రాసు ఆలిండియా రేడియో తెలుగు విభాగంలో జాషువా స్పోకెన్ వర్డ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు 1964 జూన్‌లో శాసన మండలి సభ్యులయ్యారు. తర్వాత గ్రంథరచనతోనే గడిపారు.

**వివాహం - కుటుంబ జీవితం :**

1910 సంవత్సరం! తెలుగు సాహిత్యంలో ఒక విశిష్టత, ప్రత్యేకత కల సంవత్సరం! ఈ సం॥లోనే మహాకవి గురజాడ తొలి ఆధునిక తెలుగు కథానిక దిద్దుబాటును రచించిన సంవత్సరం. ఒక కొత్త ఛందస్సు ముత్యాల సరంలో గేయసృష్టి చేసిన సంవత్సరం. మహాకవి శ్రీశ్రీ పుట్టిన సంవత్సరం. ఇంకా, మహాకవి జాషువా వివాహం చేసుకుని, వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన సంవత్సరం!

1910సం॥లో మేనమామ మందా వెంకటస్వామి రెండవ కుమార్తె మేరీతో జాషువా వివాహం జరిగింది. వారు ఆమెను మెరాయి అని పిలిచేవారు. వీరిది అనుకూల దాంపత్యం. మూర్తీభవించిన సహనం మేరీ. భర్త జయాప జయాలను, కష్టనష్టాలను, గౌరవాలను ఆమె సమానంగా పంచుకున్నారు.

ఈ దంపతులకు ఐదుగురు సంతానం, కాంతామణి, పద్మిని, పద్మనాభుడు, వలరాజు, హేమలతాదేవి. అందరికీ చక్కని వివాహాలయ్యాయి.

కాంతామణి, గోగుమళ్ళ ప్రకాశరావు దంపతులకు ఆరుగురు సంతానం. పద్మిని, కొక్కెరగడ్డ రూబెన్ ప్రభాకర్ దంపతులకు ఐదుగురు సంతానం. పద్మనాభుడు, రూతమ్మలకు ఇద్దరు కుమారులు.

వలరాజు, మేరమ్మ దంపతులకు సంతానం లేదు. జాషువా తండ్రి వీరయ్య పల్నాటి చరిత్ర ను నిత్యం పాడుకుంటూ వుండేవారు. అందులోని అలరాజు అంటే వీరయ్యకు చాలా ఇష్టం. ఆ పేరే తన మనవడికి పెట్టుకున్నాడు. జన వ్యవహారంలో అది వలరాజుగా మారిపోయిందిట. వలరాజు రెండు నాటకాలు కూడ రచించాడు. సినిమారంగం మీద బాగా ఇష్టం ఉండేది. మాయా బజార్ సినిమాకి సహాయదర్శకుల్లో ఒకరుగా ఉన్నారని తెలుస్తోంది. జాషువాతో కలిసి ఈయన సాహిత్య సభలకు వెళుతుండేవారట.

జాషువా చివరి సంతానం, వారికి అత్యంత ప్రియమైన కూతురు హేమలత. ఈమె సంఘ సేవకురాలు. గోరాగారి కుమారుడు, హేతువాది, గాంధేయవాది లవణం గారిని వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు అర్థ శతాబ్దం పాటు ఆంధ్రదేశాన్ని చైతన్య వంతం చేశారు. వీరికి పిల్లలు లేరు తమ జీవితాలను సమాజ సేవకోసం అంకితం చేశారు.

జాషువా తన సంతానంలో ఎక్కువ ప్రస్తావించింది హేమలత గురించే. ఈ తండ్రీ కూతుళ్ళ అనుబంధం చాలా అపురూపమైనది. వీరిద్దరి మధ్య సాహిత్య చర్చలు గంటలసేపు జరిగేవట. ఆంగ్ల సాహిత్యంలో ప్రవీణురాలైన హేమలత తండ్రికి కాల్పనిక సాహిత్యాన్ని పరిచయం చేసేదిట. తండ్రినుండి ఆయన పద్య పఠన కళను తన సొంతం చేసుకుంది.

రెండు భిన్నమతాలకు, భిన్న కులాలకు చెందిన హేమలకాలవణంల వివాహం అప్పట్లో పెద్ద విప్లవం. పెద్ద సంచలనం. ఈనాటికీ ఆదర్శం.

పెళ్ళి పేరుతో జరిగే ఆడంబరాలను, అనవసర ఖర్చును అరికడుతూ ఈ వివాహాన్ని వియ్యంకులిద్దరూ జాషువా గోరాగార్లు నిరాడంబరంగా జరిపించారు. ఈ వివాహాన్ని గురించి జాషువా తన నాకథలో ఇలా చెప్పారు.

**"పప్పన్నాలని లాంఛనంబులను చున్ బంధుల్ కులస్వాములున్**
**తిప్పల్ వెట్టి ఋణాలు పై బులిమి ఆస్తింబాసి లమ్మించుచున్**
**జిప్పల్ జేతి కొసంగిపోయెదరు పేచీ లెన్నియో పెట్టియా**
**ముప్పుం గూర్చెదు పెండ్లి పేరటపు డాబుల్ వోవు టేనాటికో"**

జాషువా గురించి ఆయన గారాబు కూతురు హేమలత రచించిన గ్రంథరాజం 'మానాన్నగారు' ఈ పుస్తకాన్ని ఆర్.శేషశాస్త్రిగారు కన్నడ భాషలో 'నమ్మతందెయవరు' పేరుతో అనువదించారు. బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఈ పుస్తకంపై తులనాత్మక అధ్యయనం జరిగింది.

1910సం॥ నుండి నలభయ్యారు సంవత్సరాల పాటు తోడునీడగా ఉండి, అర్ధాంగి అన్న పదాన్ని సార్థకం చేసిన మేరి. 1956లో మరణించారు. ఇది జాషువా జీవితంలో తీరని లోటు. చాలాకాలం ఈ బాధనుంచి కోలుకోలేకపోయారు. పిల్లలందరూ వారి వారి జీవితాల్లో స్థిరపడిపోయారు. ఇల్లాలు లేని ఇల్లు ఎంత దయనీయంగా ఉంటుందో అనుభవంలోకి వచ్చింది. తన బాధను ఇలా వ్యక్తం చేశారు.

**'ఇల్లాల్లేని గృహంబులో సుఖములే దెవ్వారికీ నింటిలో**
**నల్లుండ్రున్ గొడుకుల్ కుమారితలు సౌఖ్యశ్రీలు చేకూర్చి పూ**
**ర్ణోల్లాసంబు ఘటించినన్, దుదకు నాయుశ్శక్తులూటాడునా**
**డిల్లాలన్నిట తోడు నీడయయి గట్టెక్కించెడిన్ బూరుషున్...'**

తనకొక ఆసరా కావాలనుకున్నారు. విమలమ్మను ద్వితీయ వివాహం చేసుకున్నారు. జాషువా యుద్ధ ప్రచార శాఖలో పనిచేస్తున్నప్పుడు విమలమ్మ సహాయకురాలిగా ఉండేది ఈమె మంచి కళాకారిణి. ఆమె అంగీకారంతో 1961సం॥లో జాషువా ఆమెను వివాహం చేసుకున్నారు. ఈమెతో పదేళ్ళు జీవితాన్ని పంచుకున్నారు. జాషువా పక్షవాతంతో బాధపడుతున్నప్పుడు ఈమె వారికి ఎంతో సేవ చేసింది.

**బిరుదులు - సన్మానాలు :**

జాషువా తన జీవితకాలంలో పొందిన బిరుదులు, సన్మానాలు, ఎన్నో! నాటి సమాజం లోని కులవివక్ష కారణంగా బాల్యంలోను, విద్యార్థిగ, ఉద్యోగ జీవితంలోను, కవిత్వపరంగా కూడ ఎన్నో అవమానాలను, ప్రతికూలతలను ఎదుర్కొన్న జాషువా తన కవిత్వ రచనా ప్రతిభతో తిరస్కరించబడ్డ చోటే సన్మానాలందుకున్నారు. అత్యున్నత గౌరవాలు పొందారు.

1933సం॥లో వేసవిలో ఆంధ్రా యునివర్సిటీ రీసెర్చి సొసైటీ విశాఖపట్నం వారు వసంతోత్సవం నాడు నిర్వహించిన సభలో జాషువాకు కవి పండిత సమక్షంలో జయపుర సంస్థానాధీశ్వరులు విక్రమదేవవర్మ 'కవితా విశారద' బిరుదు ప్రదానం చేశారు.

1936సం॥లో వినుకొండ పురవాసులు జాషువాకు 'కవికోకిల' బిరుదు నిచ్చి సత్కరించారు.

1947సం॥లో విజయవాడ నగరవాసులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు జాషువాకు 'కవిదిగ్గజ – నవయుగ కవి చక్రవర్తి బిరుదులను ప్రదానం చేశారు. జాషువా కాలికి గండపెండేరం అలంకరించి, మదపుటేనుగుపై వారిని ఊరేగించారు. ఉయ్యూరు, చల్లపల్లి జమిందారులు, ఉమరాలీషా, రామస్వామి చౌదరి మొదలైన కవులు నాటి సన్మాన సభలో ఉన్నారు.

1952సం॥లో తిరుపతి కవితాసమితి నిర్వహించిన సభలో డా॥ జీరెడ్డి చెన్నారెడ్డిగారి అధ్యక్షతలో జాషువాకు 'మధుర శ్రీనాథ' బిరుద ప్రదానం జరిగింది.

1964సం॥లో ఏలూరు హిందూ యువజన సంఘభవనంలో డా॥ త్రిపురనేని వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతలో జాషువకు 'విశ్వకవి సమ్రాట్' బిరుదు ప్రదానం జరిగింది.

1970వ సం॥లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు జాషువాను కళాప్రపూర్ణ, బిరుదుతో సత్కరించింది. ఇదే సం॥ రిపబ్లిక్ దినోత్సవం నాడు భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది.

1953సం॥లో గుంటూరు పొగాకు వ్యాపారుల సన్మాన సంఘం జాషువాను సత్కరించి, రెండు ఎకరాల మాగాణి పొలాన్ని, ఒక డాబా ఇంటిని ఇచ్చి సన్మానించింది. అప్పటి పార్లమెంటు సభ్యులు బెజవాడ రామచంద్రారెడ్డి గారు ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

1964వ సం॥లో ఉత్తమ కావ్యంగా జాషువా 'క్రీస్తు చరిత్రను' ఎన్నిక చేసి కేంద్ర సాహిత్య అకాడమి ఐదువేలరూపాయల నగదు బహుమతితో సత్కరించింది. ఇదే సం॥ జాషువా శాసనమండలి సభ్యులుగా నియమితులయ్యారు.

ఇంకా ఎన్నో పురస్కారాలు, బిరుదులు జాషువాను వరించి, వాటిగొప్పతనాన్ని పెంచుకున్నాయి.

**కవిత్వానికీ కులమా!**

విశ్వశ్రేయమ్ కావ్యమ్! కవులంటేనే సామాజిక శ్రేయస్సును కోరేవారు ఏ కాలంలో నైనా! సమకాలీన సమాజాన్ని చిత్రీకరిస్తూ సందేశాత్మక రచనలు చేసేవారు సత్కవులు. వారి రచనలు సమాజానికి, భావితరాలకి ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయి. వారు విశ్వమానవ గోత్రులు కులమతాలకు అతీతులు. మరి అటువంటి వారికీ కులం అంటగడితే! కులం పేరుతో వెలివేస్తే!

**విశ్వమానవ గోత్రేయ వీరులైన**
**కవులకున్ కర్మబంధంబు కట్టబెట్టి**
**పులుము చుందురు తలమీద కులమురంగు**
**తొలగిపోవదు లక్ష సబ్బులకు కూడ.**

అన్నారు 'ముసాఫరులు'లో జాషువ. మనుషుల మనస్తత్వాలలో మార్పురావాలని వారి భావన. ఎన్నో ఉన్నతోన్నత పురస్కారాలు. బిరుదులూ అందుకున్న జాషువా తొలిదశలో కులపరంగా కవితావెలికి కూడ గురయ్యారు. వేదన చెందారు.

జీవితం నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నా గురువులు ఇద్దరు – పేదరికం – కులమత భేదం. ఒకటి నాకు సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచిందే కాని బానిసగా మాత్రం మార్చలేదు. దారిద్ర్యాన్ని, కులభేదాన్ని కూడ చీల్చి నేను మనిషిగా నిరూపించుకోదలచుకున్నాను. వాటిపై కత్తి కట్టాను. నా కత్తి కవిత. నా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mahakavi+Jashuva+Jeevitam+Sahityam**

* * *